**సెట్ - 2**

# వార్షిక పరీక్ష - ఏప్రిల్ 2011

**తరగతి : 6వ** | **విషయం : తెలుగు (ప్రథమ భాష)**
**మార్కులు : 100** | **సమయం : గం. 02.30 ని**

==========================================================

**I. పఠనావగాహన - భావవ్యక్తీకరణ** **20 మార్కులు**

**అ). ఈ కింది పద్యాన్ని చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.** **10 మా**

తల్లియొడిలోన తలిరాకు తల్పమందు
ఆడుకొను మమ్ములను బుట్టలందు చిదిమి
అమ్ముకొందువె మోక్ష విత్తమ్ము కొరకు
హృదయమే లేని నీ పూజలెందుకోయి?

1. పై పద్యంలో "మోక్షమనెడి సంపదకోసం మమ్మల్ని అమ్ముకొంటారు" అనే భావంగల పాదం ఏది?
2. పూలు ఎక్కడ ఆడుకొంటామని చెప్పాయి?
3. "బాధను అర్థం చేసుకొనే మనసు లేని పూజలు పనికిరావు!" ఇది తప్పా? ఒప్పా?
4. పై పద్యంలోని మాటలను ఎవరు ఎవరితో అన్నారు?
5. తలిరాకు తల్పం మంటే ఏమిటి?

**ఆ). కింది వాక్యాలు చదవండి. వాక్యాలు తారుమారైనాయి. వాటిని వరుస క్రమంలో రాస్తే ఒక పేరా అవుతుంది. రాయండి.** 5 మార్కులు

❖ అందువల్ల దానికి తగిన నిపుణుల అవసరం కూడా పెరిగింది?
❖ అందుచేత ప్రభుత్వం ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాలను చేపట్టింది.
❖ భారతదేశంలో పారిశ్రామీకరణకు ప్రాధాన్యత పెరగటం మొదలైంది.
❖ ఈ అవసరాలను తీర్చడం కేవలం నియత విద్యవల్ల సాధ్యం కాదు.
❖ కేంద్రం మంత్రిత్వశాఖ ఇందుకు నడుం కట్టింది.

**ఇ). కింది వార్తను చదవండి. వార్త ఆధారంగా తప్పొప్పులు గుర్తించండి.** 5 మార్కులు

హైదరాబాదు : ప్రస్తుతం విద్యా ప్రమాణాలు దారుణంగా దిగజారినవని, ఉద్యోగం కోసము డిగ్రీలు అన్న చందంగా విద్యార్థులు చదువుతున్నారని సమావేశానికి హాజరైన విద్యాశాఖమంత్రి అన్నారు. పిల్లలు ఒత్తిడితో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని తెలిపారు. పిల్లలందరినీ ఆలోచింపచేసేలా సర్వతోముఖాభివృద్ధి జరిగేలా విద్య ఉండాలని తెలిపారు. విద్యా ప్రమాణాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని చేపడతామని చెప్పారు.

1. విద్యాశాఖ మంత్రి హైదరాబాదులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ( )
2. ప్రస్తుతం విద్యా ప్రమాణాలు బాగా ఉన్నాయి. ( )
3. పిల్లలు ఒత్తిడితో కాకుండా ఇష్టంగా చదవాలి ( )
4. ఉద్యోగం కోసమే చదువుకోవాలి ( )
5. చదువుకోవడం వల్ల ఆలోచించే శక్తి పెరగాలి ( )

**II. స్వీయరచన - వ్యవహార రూపాలు** **50 మార్కులు**

**అ). కింది పద్యం రాసి, దాని భావాన్ని సొంత మాటల్లో రాయండి.** 8 మార్కులు

“గురువు లేక విద్య ........................................... వినురవేమ.

**ఆ). “మనదేశం భారతదేశం” మనదేశం గొప్పతనం తెలిపేలా 10 వాక్యాలతో వ్యాసం రాయండి.** 8 మార్కులు

**ఇ). కింది వాటిలో ఏదైనా ఒకదాని గురించి 10 వాక్యాలు రాయండి.** 8 మార్కులు

1). ప్రహ్లాదుడు 2). అల్లూరి సీతారామరాజు

**ఈ). “కొత్తగా వచ్చిన వారిని నమ్మరాదు” పాఠం ఆధారంగా పిల్లి, గద్ద మధ్య జరిగిన సంభాషణలను రాయండి.** 8 మార్కులు

గద్ద: ..........................................................................................

పిల్లి : ..........................................................................................

గద్ద: ..........................................................................................

పిల్లి : ..........................................................................................

**ఉ). నీవు చూసిన ఏదైన ఒక సందర్శన స్థలం గురించి నీ మిత్రునికి లేఖ రాయండి.**10 మార్కులు

**ఊ). "ఉన్నవ లక్ష్మీబాయమ్మ మహిళల కోసం కృషి చేసింది కదా!" మీరైతే మహిళల అభివృద్ధి కోసం ఏమేం చేస్తారో తెల్పండి?** 8 మార్కులు

**III. పదజాలాభివృద్ధి - వాక్యరచన 15 మార్కులు**

**అ). కింది జంట పదాలతో మూడు సొంతవాక్యాలు రాయండి.** 3 మార్కులు

1). మతాలు - భాషలు 2). ప్రేమ - స్నేహం 3). ద్వేషం - రోషం

**ఆ). కింది పదాలను ఉపయోగించి మూడు సొంత వాక్యాలు రాయండి.** 3 మార్కులు

1). చివాట్లు పెట్టు 2). మరపించు 3) నడుంకట్టుట

**ఇ). గీతగీసిన పదానికి ప్రకృతి రాసి మళ్లీ వాక్యం రాయండి.** 1 మార్కులు

1). దేశభాసలందు తెలుగు లెస్స

2). చాలా రాతిరి వరకు మేలుకొని ఉండడం ఆరోగ్యానికి మంచిది కాదు.

**ఈ). కింది పదాలను చదవండి. వాటిని ఖాళీలలో రాయండి.** 4 మార్కు

(నారికేళం, సావధానం, తథ్యం, ధ్వని)

1). దీపావళి రోజు కాల్చే టపాకాయల వల్ల ............. కాలుష్యం ఏర్పడుతుంది

2). జయ పూజకు ..................... మరియు పూలు తీసుకొని వెళ్ళింది.

3) బాగా చదివితే మంచి మార్కులు రావడం ..............................................

4) ఉపాధ్యాయులు పాఠం చెప్పేటప్పుడు .......................................... తో వినాలి.

**ఉ). గీతగీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి.** 1 మార్కు

1). లలిత తన సిగలో పూలదండను ధరించింది.

**ఊ). గీతగీసిన పదానికి వ్యతిరేక పదం రాసి మళ్లీ వాక్యం రాయండి.** 1 మార్కు

1) దేశంలో ఎందరో నిరుద్యోగులున్నారు.

**ఎ). కింది పదాలను అకారాది క్రమంలో రాయండి.** 2 మార్కులు

పరిశోధకుడు, ఆచార్యుడు, దైవం, ఉద్యమం

**IV. భాషాంశాలు - వాక్యరచన** **15 మార్కులు**

**అ). కింది పదాలను విడదీసి రాయండి.** 3 మార్కులు

1). ఎవరాయన 2). గజేంద్రుడు 3). రామాలయం

**ఆ). కింది రెండు వాక్యాలను కలిపి ఒకే వాక్యంగా రాయండి.** 2 మార్కులు

1). విమల భోజనం చేసింది. విమల చదువుకున్నది.

2) రాజు ఆటస్థలానికి వెళ్లాడు. రాజు క్రికెట్ ఆడాడు.

**ఇ). గీతగీసిన పదాలకు వచనం మార్చి వాక్యాలు రాయండి.** 2 మార్కులు

1). సీత పువ్వును దారంతో ముడివేస్తున్నది.

2). రామాపురం పాఠశాలలో కంప్యూటర్ ఉంది.

**ఈ). ఖాళీలలో విభక్తులను రాయండి.** 2 మార్కులు

రంగన్న సంత ----------- వెళ్ళాడు. సంత ----------- కూరగాయలు కొన్నాడు. తన కూతురు ----------- రిబ్బన్లు కొన్నాడు. వర్షం పడడం ----------- తిరిగి రావడానికి ఆలస్యం అయింది.

**ఉ). కింది వాక్యాలలో ఏది సకర్మ వాక్యం? ఏది అకర్మ వాక్యం** 2 మార్కులు

1). అమల బడికి వెళ్లింది.

2). అమల సీతకు పుస్తకం ఇచ్చింది.

**ఊ). ఈ కింది పేరా చదవండి. దీనిలో ద్వంద్వ సమాసానికి చెందిన పదాలను గుర్తించి రాయండి.** 2 మార్కులు

జయ, విజయలు అక్కాచెల్లెళ్లు వారు సంతకు వెళ్ళి కూరగాయలు కొన్నారు.

**ఎ). కింది పేరాలో ప్రేరణార్థక వాక్యాలు గుర్తించండి.** 2 మార్కులు

సీత వాళ్ళ అమ్మ కథల పుస్తకం తెచ్చింది. సీత చేత చదివించింది. సీత చేత కథ చెప్పించింది.

***